స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 127 | శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 127 | FRIDAY, SEPTEMBER 25, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## జిల్లాలో ఆధార్ సేవలు మరింత పారదర్శకంగా అందించాలి

- నూతన నమోదులు, మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
- జిల్లా స్థాయి ఆధార్ మానిటర్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ శ్రీహర్ష

2 లో..



# ఆయిల్‌పామ్ రైతుల నోట్లో మట్టి కొట్టేలా కేంద్ర నిర్ణయం

- దిగుమతి సుంకం తగ్గింపుతో దేశీయ రైతులకు నష్టం జరిగే అవకాశం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గింపు
- నిర్ణయాన్ని తక్షణమే పునఃసమీక్షించాలని డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 24(వార్తా వేదిక సూర్య):

ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవైపు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని, రైతులను ఈ పంట వైపు ప్రోత్సహించాలని రాష్ట్రాలకు సూచిస్తూ.. మరోవైపు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై సుంకాన్ని తగ్గించడం విరుద్ధమైన విధానమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ముడి పామాయిల్‌పై మొత్తం దిగుమతి సుంకం 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గిందని మంత్రి తెలిపారు. దీనివల్ల దిగుమతి చేసుకునే పామాయిల్‌కు పోటీ ప్రయోజనం పెరిగి, దేశీయంగా ఆయిల్‌పామ్ మిగతా 2లో..

## క్షుద్ర పూజలంటూ తప్పుడు ప్రచారం చేస్తే

# కోర్టుకు ఈడ్చుతాం

- ఎంతటి వారైనా వదిలిపెట్టం..
- న్యాయస్థానాలపై మాకు నమ్మకం ఉంది: హరీశ్‌రావు
- దానం అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నలు



హైదరాబాద్, సెప్టెంబరు 24 (వార్తా వేదిక సూర్య):

తాము క్షుద్ర పూజలు చేసినట్లు అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తమపై చేసిన ఆరోపణలకు సంబంధించి పరువు నష్టం దావా దాఖలు చేశామని, నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు పిటిషన్‌ను స్వీకరించిందని చెప్పారు. బుధవారం కోర్టు విచారణకు పిలిచిందని, తమ వాంగ్మూలాలను నమోదు చేయనున్నట్లు వెల్లడించారని తెలిపారు. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు వద్ద హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్ తదితరులు తాము క్షుద్ర పూజలు చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేవుళ్ల దర్శనానికి వెళ్లినా క్షుద్ర పూజలంటూ ఆరోపణలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. తమపై ఎన్ని ఆరోపణలు చేసినా స్థాయిని దిగజార్చుకుని మాట్లాడబోమని, న్యాయస్థానాల ద్వారా తగిన సమాధానం ఇస్తామని అన్నారు.

### ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపణ

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై నిలదీస్తే వ్యక్తిగత ఆరోపణలు చేయడం ద్వారా ప్రభుత్వం దృష్టి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతున్నదని హరీశ్‌రావు ఆరోపించారు. శాసనసభలోనూ అనేక అంశాలపై తప్పుడు సమాచారం ఇచ్చారని, సభా హక్కుల ఉల్లంఘనకు సంబంధించి స్పీకర్‌కు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మూడేళ్లు గడిచినా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, మిగతా 2లో..



## తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా

# తీర్చిదిద్దాలి

- తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- చారిత్రక కట్టడాల పరిరక్షణతోపాటు పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాల పెంపుపై దృష్టి

హైదరాబాద్, సెప్టెంబరు 24 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధితోపాటు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం, పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచడం లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గురువారం పర్యాటక, సాంస్కృతిక శాఖల ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులు, శాఖ పరిధిలోని ఆస్తుల వినియోగం, బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పెట్టుబడులు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక బ్రాండింగ్ తదితర అంశాలపై మిగతా 2లో..



## ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అభివృద్ధిపై సీతక్క సమీక్ష

- నేడు వరంగల్ ఐడీఓసీలో ప్రాంతీయ సమీక్షా సమావేశం

2 లో..

## కరీంనగర్ కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి

# పకడ్బందీ ఏర్పాట్లు

- ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- పండుగ వాతావరణంలో నిర్వహించాలి..
- భద్రత, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

కరీంనగర్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 30న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారంతో పాటు కార్యాలయ భవనాన్ని సుందరంగా అలంకరించి, అవసరమైన చోట్ల స్వాగత మిగతా 2లో..



## పండుగలు ఐక్యతను

# పెంపొందిస్తాయి

- ఐక్యత ఉంటే ఏదైనా సాధించవచ్చు
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి
- శివాజీ నగర్ కాలనీలో చత్రపతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య):

పండుగలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తెలిపారు. పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ కాలనీలో చత్రపతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద గురువారం ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా బీసీ కాలనీ శివాజీ నగర్ వాటర్ ప్లాంట్ ప్రాంతాలలోనూ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా కుల మతాలకు అతీతంగా ఐకృతతో పండుగలు జరుపుకోవాలని అన్నారు. యువత పండుగలను జరిపించేందుకు కలిసికట్టుగా మిగతా 2లో..









## విద్యానగర్ కాలనీలో ఘనంగా

# వినాయక నిమజ్జనోత్సవం

- విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనంపై పురవీధుల్లో ఊరేగింపు
- డిజె, బ్యాండ్ మేళాలు, యువత చిందులతో శోభాయాత్ర
- ఆకట్టుకున్న మహిళల కోలాటం

చౌటుప్పల్, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక నిమజ్జన శోభాయాత్ర గురువారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్టించి పుర వీధుల మీదుగా ఊరేగించారు. మహిళల కోలాటం నడుమ సాగిన శోభయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 127 శుక్రవారం 25 సెప్టెంబర్, 2026

# కరీంనగర్ కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

తోరణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన, నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.

**కలెక్టరేట్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి**

ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టరేట్ భవనం, పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ప్రధాన ద్వారం, కలెక్టర్ కార్యాలయం, ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలతో పాటు ఇతర ముఖ్య ప్రాంగణాలను సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటించే ప్రతి ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రాంగణం పరిశీలన**

సమీక్ష అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కూడా చర్చించారు. కలెక్టర్ నూతన ఛాంబర్, సమావేశ మందిరంతో పాటు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. సీఎం పర్యటన కోసం నూతనంగా నిర్మించిన హెలిప్యాడ్‌ను కూడా పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెలికాప్టర్‌లో కరీంనగర్‌కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం నూతన కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేయనున్నారు. ఆ తర్వాత సీఎం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా పర్యాటక శాఖకు చెందిన ఆస్తులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. భవనాలు ఉన్న ఆస్తులు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయం సమకూరేలా ఆస్తులను అభివృద్ధి చేయడంతోపాటు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**తెలంగాణకు ప్రపంచస్థాయి గుర్తింపు**

రాష్ట్రంలో ఆలయ, పర్యావరణ, కొండ ప్రాంత పర్యాటకాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేలా విస్తృత ప్రచారం, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక మార్గాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు, విడిది కేంద్రాలు, ఇతర మౌలిక వసతుల కల్పనలో ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**చారిత్రక సంపద పరిరక్షణకు ప్రాధాన్యం**

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యతలో కీలక భాగమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రామప్ప వంటి చారిత్రక ప్రదేశాల్లో పరిరక్షణ, నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామని తెలిపారు. అదే సమయంలో కొత్త పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ బాధ్యతగా చేపట్టాల్సిన పరిరక్షణ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టగల అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సమతుల్యత పాటించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**'తెలంగాణ దర్శిని'కి ప్రాధాన్యం**

విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచేందుకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సమావేశంలో చర్చించారు. విద్యార్థులను చారిత్రక ప్రదేశాలు, మ్యూజియంలు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా రాష్ట్ర వారసత్వంపై అవగాహన కల్పించాలని సూచించారు. చిన్న వయసు నుంచే పర్యాటక రంగంపై ఆసక్తి పెంచడంతోపాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడం కార్యక్రమం లక్ష్యమని అధికారులు వివరించారు.

**పెట్టుబడులకు అనుకూల వాతావరణం**

పర్యాటక ప్రాజెక్టులకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. లీజు విధానాలు, ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి అవసరమైన చోట అన్ని శాఖల అధికారులతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలవ్యవధిలో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరిగేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి, ఆర్థిక ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఆర్థిక శాఖ కార్యదర్శి స్నిగ్ధా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజలంటూ తప్పుడు ప్రచారం చేస్తే కోర్టుకు ఈడ్చుతాం

(మొదటి పేజీ తరువాయి)

సభా హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులను పరిశీలించాల్సిన వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదని ఆరోపించారు. నీటి, విద్యుత్ సమస్యలు రాష్ట్రాన్ని చుట్టుముడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎల్‌నినోను కారణంగా చూపుతూ ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చుంటున్నదని వ్యాఖ్యానించారు.

**దానం అంశంపై సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ..**

దానం నాగేందర్ అనర్హత అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హరీశ్‌రావు ప్రస్తావించారు. ఈ తీర్పు పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు లేవనెత్తిందని ఆయన వ్యాఖ్యానించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విలువలను ఉల్లంఘిస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటాయని అన్నారు. పార్టీ మారిన దానం నాగేందర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించి ప్రజాక్షేత్రంలోకి రావాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై నిజమైన గౌరవం ఉంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కోరారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందని చెప్పుకుంటున్న రాహుల్‌గాంధీ తెలంగాణలో అదే చట్టం అమలుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికార పక్షంపై ఉందన్నారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా న్యాయస్థానాలపై నమ్మకం ఉందని హరీశ్‌రావు తెలిపారు. క్షుద్ర పూజల ఆరోపణలపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు తగిన చర్యలు తీసుకుంటుందని విశ్వసిస్తున్నామని అన్నారు. ఎంతటి వారైనా చట్టపరంగా ఎదుర్కొంటామని, అవసరమైతే న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఆధార్ సేవలు పారదర్శకంగా అందించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య):

జిల్లాలో ఆధార్ సేవలు మరింత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందేలా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటర్ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములుతో కలిసి నిర్వహించారు. జిల్లాలో ఆధార్ నూతన నమోదులు, మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ఆధార్ సేవలకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించాలని, స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు జరిగిన నూతన నమోదులు ఎన్ని, ఇంకా ఏయే ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్నాయి అనే వివరాలపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్లు పూర్తి చేయడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బయోమెట్రిక్ అప్‌డేట్లు, నూతన నమోదులను వేగవంతం చేయడానికి తగిన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ ప్రక్రియలో వివిధ శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోస్టల్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. సరిగ్గా డేటా సేకరణ చేయని కేంద్రాలు, నిర్లక్ష్యం వహించే ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాల ని,



అవసరమైన చోట డేటా కలెక్షన్ రద్దు చేయడం వంటి కఠిన నిర్ణయాలు ఉంటాయని, క్షేత్ర స్థాయిలో వెరిఫికేషన్ ప్రక్రియను ముమ్మరం చేయాలని, బయోమెట్రిక్ సమర్పణ,సరైన డేటాను ఎప్పటికప్పు డు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. డేటాను సక్రమంగా సమర్పించని, నిబంధనలు పా టించని వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాలని, సంబంధిత శాఖల అధికారులు, పోస్టల్ శాఖ సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఆధార్ సేవల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల కు మెరుగైన సేవలు అందించాలని క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ రత్నాకర్, ఈ డియం. కవిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అభివృద్ధిపై సీతక్క సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 24 (వార్తా వేదిక సూర్య):

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి వరం గల్, ఖమ్మం జిల్లాల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై రాష్ట్ర మంత్రి సీతక్క శుక్రవారం సమీక్ష నిర్వహించనున్నా రు. మధ్యాహ్నం 1 గంటకు వరంగల్ ఐటీడీసీలో ప్రాంతీయ సమీక్షా సమావేశం జరగనుంది. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొ నేందుకు అక్టోబరు 2026 నుంచి జూన్ 2027 వరకు గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన నివారణ, ముందస్తు చర్యలు, సం బంధిత కార్యాచరణ ప్రణాళికపై ప్రధానంగా సమీక్షించను న్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, వీఓ భవనాలు, అం గన్‌వాడీ భవనాలు, ఇతర భవనాల నిర్మాణ పనుల పురోగతి, పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నారు.

**రహదారులు, తాగునీటిపైనా సమీక్ష**

హ్యామ్ రహదారుల నిర్మాణ పనుల పురోగతి, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి, పెండింగ్ పనులు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి సమీక్ష నిర్వహించనున్నారు. సమావేశానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యే క ప్రధాన కార్యదర్శి దానకిశోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికా రులు, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన అదనపు కలెక్టర్లు, జిల్లా పరిషత్ సీఈవోలు, డీఆర్డీఓలు, డీపీఓలు, ఈ ఈలు, ఇతర అధికారులు హాజరుకానున్నారు. శాఖల వారీగా తాజా గణాంకాలు, అభివృద్ధి పనుల పురోగతి నివేదికలు, పెండింగ్ పనుల వివరాలు, వాటిని పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికతో అధికారులు సమావేశానికి హాజరు కావాలని ప్రత్యేక సీఎస్ దానకిశోర్ ఆదేశించారు.

# ఆయిల్‌పామ్ రైతుల నోట్లో మట్టి కొట్టేలా కేంద్ర నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గెలల ధరలపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నా రు. రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహిస్తున్న కేంద్రం.. అదే రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్ణయాలు ఎందుకు తీసుకుంటోందని తుమ్మల ప్రశ్నించారు. రైతు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టి సాగు చేసే దీర్ఘకాలిక పంట ఆయిల్‌పామ్ అని, నీరు, ఎరువులు, నిర్వహణ కోసం నిరంతరం ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మొక్క నాటిన వెంటనే పంట చేతికి రాదని, సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టిన తర్వాత మార్కెట్ విధానాల్లో మార్పులు చోటుచేసుకుంటే నష్టపోయేది రైతేనని అన్నారు. ఇలాంటి పంటకు మార్కెట్ ధరపై విధానపరమైన స్థిరత్వం కల్పించాల్సి న బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. తెలం గాణ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం దిగుమతి సుంకా న్ని పెంచాలని కోరుతున్న సమయంలో కేంద్రం సుంకాన్ని తగ్గించడం బాధ్యతారాహిత్యమైన నిర్ణయమని తుమ్మల విమర్శించారు. ఈ నిర్ణయంతో ఆయిల్‌పామ్ రైతుల్లో అనిశ్చితి పెరిగే అవకాశం ఉందన్నారు.

**తెలంగాణలో 3.20 లక్షల ఎకరాల్లో సాగు**

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును పెద్ద ఎత్తున విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో 88 వేలకుపైగా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులను ఈ పంట వైపు మళ్లించేందుకు పెట్టుబ డి రాయితీలు, మొక్కల విస్తరణ, బిందు సేద్యం, మౌలిక సదు పాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దేశీయంగా ఆయిల్‌పా మ్ ఉత్పత్తిని పెంచి వంట నూనెల దిగుమతులపై ఆధారపడ టాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం కూడా జాతీయ వంట నూనెల–ఆయిల్‌పామ్ పథకం అమలు చేస్తున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. కేంద్రం ప్రకటించే లక్ష్యాలకు, అమలు చేసే విధానాలకు మధ్య వ్యత్యాసం ఉంటే రైతుల్లో నమ్మకం దెబ్బతింటుందని తుమ్మల అన్నారు. రాష్ట్రాలు, రైతులు దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టిన తర్వాత దిగుమతి సుంకం వంటి కీలక విధానాల్లో మార్పులు చేయడం వల్ల రైతులకు అనిశ్చితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

**టన్నుకు రూ.25 వేల కనీస ధర కల్పించాలి**

ఆయిల్‌పామ్ రైతుల దీర్ఘకాలిక డిమాండ్‌గా ఉన్న తాజా ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నదని తుమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో గెలల ధర ప్రభుత్వం నిర్ణయించే విధానం ప్రకారం అమలవుతున్నప్పటికీ, రైతులకు మరింత స్థిరమైన ధర భరోసా అవసరమని అన్నారు. రైతు ఆదాయం పెంచాలంటే ముందుగా రైతు పండించిన పంటకు ధర భరోసా కల్పించాలని సూచించారు. విదేశీ దిగుమతులను చౌక చేసే విధానాలతో దేశీయ రైతు ఉత్పత్తులకు ధరపై ఒత్తిడి పెరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.

**దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలి**

దేశ వంటనూనెల అవసరాల్లో గణనీయమైన భాగం దిగు మతుల ద్వారా తీరుతున్న నేపథ్యంలో దేశీయ ఆయిల్‌పామ్ సాగును బలోపేతం చేయడం రైతు సంక్షేమంతో పాటు ఆహా ర, వ్యవసాయ భద్రతకు కూడా కీలకమని మంత్రి పేర్కొ న్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని సాధించాలంటే దేశీయ రైతుల ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని, రైతులను బలోపేతం చేయకుండా దిగుమతులను చౌక చేయడం ద్వారా స్వావలంబన సాధ్యం కాదని తుమ్మల అన్నారు.

**నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి**

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం సహకరించాల్సింది పోయి రైతుల్లో అనిశ్చితి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మంత్రి అన్నారు. నమ్మకంతో ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చిన రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముడి పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్రం తక్షణమే పునఃసమీక్షించాలని తుమ్మల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశీయ ఆయిల్‌పామ్ రైతులకు ధర భరోసా కల్పించేలా స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, తాజా గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

# విద్యానగర్ కాలనీలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం





(మొదటి పేజీ తరువాయి)

ఆకట్టుకుంది. బ్యాండ్ మేళాలు, డిజె సౌండ్లు, యువత చిందులతో సాగిన ఈ శోభాయాత్రను తిలకించేందుకు పట్టణవాసులు ఆసక్తి కనపరిచారు. అంతకు ముందు జరిగిన వేలంపాటలో లడ్డూను వనం మమత– రాజు దంపతులు 75 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. మరో లడ్డును దాసోజు దివ్య– సంపూర్ణ చారి దంపతులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా పండ్లను ముటుకుల్లోజు శమంతకమని– సదానంద చారి దంపతులు కైవసం చేసుకున్నారు. పంచను చిలకల రమాదేవి– శ్రీనివాస్ యాదవ్ దంపతులు, అదేవిధంగా స్వామివారి దోవతిని దండం నవ నీత– సత్తిరెడ్డి దంపతులు కైవ సం చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో కాలనీ అభివృద్ధి కమి టీ అధ్యక్షుడు ముత్యాల హన్మం తరెడ్డి ప్రధాన కార్యదర్శి వనం రాజు కోశాధికారి ముటుకుల్లో జు సదానంద చారి ఉత్సవ కమి టీ అధ్యక్షుడు వీరమల్ల సూర్యనా రాయణ, ప్రధాన కార్యదర్శి కొయ్యడ వెంకన్న గౌడ్, కోశా ధికారి భైరు కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# పండుగలు ఐక్యతను పెంపొందిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలన్నారు. ఐక్యత ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. కులాలు, మతాలు, రాజకీయ పార్టీలు అనే తేడాలు లేకుండా కలిసికట్టుగా జరుపుకునే గొప్ప పండుగ వినాయక చవితి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి



## రూ.21,516లకు గణపతి లడ్డూ.. కైవసం చేసుకున్న పోతు రంజిత్ కుమార్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 ( వార్త వేదిక సూర్య ) :

టీఎన్జీవోస్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. వేలంపాటలో పోతు రంజిత్ కుమార్ రూ.21,516లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు రంజిత్ కుమార్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అనంతరం లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా పోతు రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. గణపతి లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## లక్ష్మీగూడలో గణేష్ లడ్డూలకు భారీ ధరలు రూ.1.30 లక్షలకు సాయి అన్నల శ్రీనివాస్.. రూ.53,001లకు గంగారం శంకర్ కైవసం



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ ఆర్జీకే ఫేజ్-2లో బజరంగ్ యూత్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలంపాటలో ఉత్సాహాన్ని కనబరిచారు.వేలంపాటలో సాయి అన్నల శ్రీనివాస్ రూ.1,30,000లకు ఒక లడ్డూను కైవసం చేసుకున్నారు. మరో లడ్డూను గంగారం శంకర్ రూ.53,001లకు దక్కించుకున్నారు. లడ్డూలను దక్కించుకున్న వారిని నిర్వాహకులు అభినందించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో ప్రత్యేక కొలనులో బొజ్జ గణపయ్య నిమజ్జనం -- పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 ( వార్త వేదిక సూర్య ) :





కాటేదాన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని సనాయి వాయిద్యాల నడుమ అత్యంత ఘనంగా ఊరేగించారు.?తదుపరి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి బీజేపీ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడు ప్రజలందరి విఘ్నాలను తొలగించి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిపై 'టీఎస్ యుటిఎఫ్' ఆగ్రహం




### -డిసెంబర్ 2026 నాటికి పిఆర్సి, సిపిఎస్ సమస్యలను పరిష్కరించాలి -లేకుంటే పోరాటాలు ఉధృతం చేస్తాం: రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 ( వార్త వేదిక సూర్య )

ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉపాధ్యాయులు పిఆర్సి అందుకోకుండానే పదవీ విరమణ పొందే పరిస్థితి దాపురించిందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ఆరోపించారు. స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సత్యనారాయణ రాజును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ ఫెడరేషన్ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల కపట ప్రేమ చూపుతోందని, ఇది ఎంతమాత్రం సరైన విధానం కాదని విమర్శించారు. చర్చల్లో కేవలం ఒక డిఎ ఇవ్వడానికే ప్రభుత్వం మొగ్గు చూపినప్పటికీ, ఉపాధ్యాయ సంఘాల తీవ్ర వ్యతిరేకతతోనే రెండు డిఎలు ప్రకటించిందన్నారు. ప్రస్తుతం ప్రకటించిన రెండు డిఎలకు తాము సంబరపడిపోయేది లేదని తెగేసి చెప్పారు. ఫెడరేషన్ డిమాండ్లు: ?పిఆర్సి నివేదిక తెప్పించి తక్షణమే పిఆర్సిని అమలు చేయాలి. ?సిపిఎస్ రద్దుకు కమిటీ వేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ?ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్



బిల్లులను పూర్తిగా చెల్లించే వరకు నెలకు ?2,000 కోట్లు విడుదల చేయాలి. ?విద్యా వ్యవస్థను ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి పాఠశాలల్లో ఉన్న సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలన్నింటినీ క్రమబద్ధంగా డిసెంబర్ 2026 నాటికి పరిష్కరించాలని, లేనిపక్షంలో టిఎస్ యుటిఎఫ్ తరపున మళ్లీ ఉధృతమైన పోరాటం చేసి సాధించే వరకు విశ్రమించబోమని హెచ్చరించారు.

?ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, మండల అధ్యక్షుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జూపల్లి శ్రీనివాసులు, పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాస రవి, యాదగిరి, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్, సీత్య నాయక్, సాధత్ అలీ, ఖాలిద్, ప్రభాకర్, గోపాలకృష్ణ, కిరణ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వినాయకుడి శోభయాత్ర

### అడుగడుగునా ప్రత్యేక పూజలు,హారతులు.

### భక్తిశ్రద్ధలతో సాగిన లంబోదరుడి శోభయాత్ర.

### భక్తినామ నామస్మరణతో మారు మోగిన పురవీధులు.

### లక్ష 75 వేలు పలికిన లడ్డు.

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య):

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భాగ్యనగర్ కాలనీ అడ్డగుట్ట మూడవ రోడ్డులో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు నిమజ్జనానికి తరలిన శోభయాత్ర స్థానికులను ఆకట్టుకుంది. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శోభ యాత్రతో అడ్డగుట్ట లోని పలు వీధులు భక్తి నామస్మరణతో పులకించిపోయాయి. శోభ యాత్ర ప్రారంభానికి ముందు అసోసియేషన్ సభ్యులు వినాయకుని వద్ద నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డుకు వేలంపాట నిర్వహించారు. ఆద్యాంతం ఆసక్తికరంగా సాగిన ఈ వేలంపాటలో గుండపనేని వెంకటేశ్వరరావు లక్ష 75 వేల రూపాయలకు వినాయకుడి లడ్డును సొంతం చేసుకున్నాడు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్రను ప్రారంభించారు. నిమజ్జనానికి తరలి వెళ్తున్న వినాయకుడికి అడుగడుగున భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడ్డగుట్ట కాలనీ నుండి ప్రారంభమైన శోభాయాత్ర మహిళలను, యువకులను, భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శోబయాత్రలో యువకులు ఉత్సాహంగా చేసిన నృత్యాలు పలువురిని ఆలరించాయి. విద్యుత్ దీపకాంతులతో అందంగా అలంకరించిన శోభయాత్రను అసోసియేషన్ సభ్యులు భక్తిశ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తూ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న వినాయకుడిని గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ వినాయక నిమజ్జన శోభాయాత్రలో స్థానిక భక్తులు,యువకులు,



మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రికార్డు ధర పలికిన లడ్డు వేలం పాట



### మైస్పేస్-2లో గణనాథుడి లడ్డూను రూ. 15 లక్షల పదివేల కు కైవసం చేసుకున్న సంధ్యా వెంకట రెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య) :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మైస్పేస్-2లో ఏర్పాటు చేసిన వినాయక మండపం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ.15 లక్షల 10 వేల రూపాయలకు లడ్డూను

సంధ్యా వెంకట రెడ్డి కైవసం చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వినాయక మండపంలో అత్యధికంగా లడ్డు ప్రసాదాన్ని కొన్న కుటుంబ సభ్యులను మండప నిర్వాహకులు, కాలనీ పెద్దలు, స్థానికులు, భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గణేష్ మండపం వద్ద నుండి సన్నాయి వాయిద్యాలతో కాలనీవాసులు అందరు కలిసి ఉత్సాహపరితంగా జై గణేష్ అంటూ నినాదాలు చేస్తూ వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## రిచ్ లుక్స్ కిడ్స్ మెన్స్ వేర్ షాప్ ప్రారంభోత్సవం

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు

పెద్దపల్లి, సెప్టెంబర్ -24: ( వార్త వేదిక సూర్య )

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో సిద్దిపల్లి గ్రామానికి చెందిన బిళ్ల హరీష్ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన రిచ్ లుక్స్ కిడ్స్ మెన్స్ వేర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని షాప్‌ను ప్రారంభించి, నిర్వాహకుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతు..

.వ్యాపారం అభివృద్ధి చెందుతూ మంచి పేరు సంపాదించాలని, వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరస్వామి కీ ప్రత్యేక పూజలు

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -24: (వార్త వేదిక సూర్య)



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ గణనాథుని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం శ్రీ గణేష్ యూత్ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## చిలుకూరు ఫస్ట్ వార్డ్ లోఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు 10,000 వేల రూపాయలు కైవసం చేసుకున్న వడ్ల హరికృష్ణ చారి

మొయినాబాద్ సెప్టెంబర్ 24,( వార్త వేదిక సూర్య)



మండలంలోని చిలుకూరు మున్సిపాలిటీ ఫస్ట్ వార్డ్ ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు 10,000 వేల రూపాయలు కైవసం చేసుకున్న వడ్ల హరికృష్ణ చారి కైవసం చేసుకున్నారు తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో

అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసిన ఆ గణనాథుని లడ్డూ వేలంపాటలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా ఆ విగ్నేశ్వరుని వద్ద పూజలు అందుకున్న లడ్డు కోసం అధిక సంఖ్యలో పోటీపడ్డారు. ఈ హోరా హోరీ పోటీలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును 10,000 రూపాయలకు వడ్ల హరికృష్ణ చారి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి లడ్డును ఆయనకు అందజేశారు. వేలంపాటలు దక్కించుకున్న వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. , గ్రామస్తులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్‌లో ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముగింపు పూజలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 ( వార్త వేదిక సూర్య ) :



కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ గణేష్ మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆఖరి రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు స మ ర్పిం చా రు . ? ఈ సందర్భంగా భక్తులు, కాలనీవాసులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ?ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, కంచె నర్సింహా, గంజి యాదగిరి, అవ్వారి పరమేష్, కైరంకొండ శంకర్, శంకర్ రావు, అర్చకులు మహేష్, విడెం సాయికిరణ్, అవ్వారి శివ, మహిళలు గద్దె పద్మ, పగిడిమర్రి ఉమాదేవి, గంజి ధనలక్ష్మి, కైరంకొండ లలిత, అవ్వారి సావిత్రి, మంగలి చంద్రమ్మ, గద్దె లలిత, బి. సరితలతో పాటు చిన్నారులు, కాలనీవాసులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 127
శుక్రవారం
25 సెప్టెంబర్ 2026

## దవాఖాన బయటికి వెళ్లాలంటే..
## ప్రహరీ గోడ దూకాల్సిందేనా..

**ఒక " చేతి" తో దవాఖాన గేటు పట్టుకొని..మరో "చేతి తో మరో మహిళ కు సాయం చేస్తున్న మహిళా**

**నీటిలో రాళ్ళ పై నుంచి నడుస్తున్న ప్రజలు...**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య )





నల్లగొండ లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన వర్షానికి ప్రభుత్వ దవాఖాన గేటు వద్ద నీరు చేరింది. దవాఖాన లోపలికి, బయటికి వెళ్లే ప్రజలు, పేషెంట్లు, నీటిలో వేసిన రాళ్ల మీద నుంచి నడుస్తూ రాక పోకలు సాగిస్తున్నారు. దీంతో కాలు జారితే నీటిలో పడి గాయపడే ప్రమాదం ఉందని, ఆ నీటి లో ఉన్న రాళ్ళ మీద నుంచి నడవలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వృద్ధులు తెలిపారు. నీటి లోనుంచి నడవలేక యువత దవాఖాన ప్రహరీ గోడ దూకి వెళ్తున్నారు. ఇప్పటికైన దవాఖాన అధికారులు స్పందించి నీరు నిలవకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఊర చెరువు, పంట పొలాలకు వెళ్లే రోడ్డును మరమ్మత్తు చేయాలి

**గ్రామ రైతుల వేడుకోలు**

సూర్యాపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 24:( వార్త వేదిక సూర్య)



అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఊర చెరువుకు,పంట పొలాలకు వెళ్లే రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు కొల్లు సుబ్బారావు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వలన రోడ్డు బాగా దెబ్బతిని గుంటలు ఏర్పడి నీరు నిలవడం వలన పంట పొలాలకు వెళ్లే రైతులు పొలాల దగ్గరకు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు వెంటనే స్పందించి అట్టి పొలాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని కోరుచున్నారు,

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు పోలీసుల హెచ్చరిక...

**అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు**

**నీటి ప్రాంతాల వైపు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు..!**

**- ఎస్సై మోహన్ బాబు .**

సూర్యాపేట జిల్లా బ్యూరో చిలుకూరు సెప్టెంబర్ 24:( వార్త వేదిక సూర్య)



మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మోహన్ బాబు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. చెరువులు కాలువలు ఇతర నీటి ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని ముఖ్యంగా పిల్లలను ఆ ప్రాంతాల్లో ఆడుకోవడానికి అనుమతించవద్దని సూచించారు. వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు పడటం రహదారులకు అడ్డంకులు ఏర్పడటం లేదా నీటి ప్రవాహం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడితే వెంటనే 112 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు. చిన్న చిన్న ఆనందాల కోసం అజాగ్రత్తగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిపై ఏపూరి దండోరా




## సెప్టెంబర్ 29 సభను చారిత్రాత్మకం చేయాలి

**యుద్ధనౌక డా. ఏపూరి సోమన్న**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య )

యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ ఏకమై దండోరా వేయాల్సిన సమయం ఆసన్నమైందని యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. డ్రగ్స్ పై ఏపూరి దండోరా సభను విజయవంతం చేయడానికి గురువారం నల్గొండ లోని పీఆర్టీఎస్ భవన్ లో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఎస్ ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గూడపూరి సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు భారీగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డా. ఏపూరి సోమన్న మాట్లాడుతూ..

"ఈరోజు తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనమవుతోంది. ఇది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు, సమాజ సమస్య. పాఠశాలలు, కళాశాలల దగ్గర కూడా డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోంది. దీనిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా, ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. అందుకే 'డ్రగ్స్ పై ఏపూరి దండోరా' అనే నినాదంతో సెప్టెంబర్ 29 న గడియారం సెంటర్లో పెద్ద ఎత్తున మహాసభ నిర్వహిస్తున్నాం. ఈ సభ కేవలం మాటలకు పరిమితం కాదు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి గడపకు చైతన్యాన్ని తీసుకెళ్లే సభ. ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఈ సభలో భాగస్వామి కావాలి. గ్రామ గ్రామాన డ్రగ్స్ పై దండోరా వేయాలి. సెప్టెంబర్ 29 సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. సభ అధ్యక్షులు గూడపూరి సంజయ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 29న జరిగే సభ కోసం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏపూరి ఫౌండేషన్ చేస్తున్న పోరాటానికి టీఎస్ ఈఎఫ్ తో పాటు అన్ని ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వచ్చిన సూచనలు, సలహాలను సభలో అమలు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల తమ ప్రాంతాల్లో జరుగుతున్న అనర్థాలను వివరించారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, యువతకు అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 29 సభకు తమ సంఘాల తరపున వేలాదిగా తరలివస్తామని ప్రకటించారు. చివరగా సెప్టెంబర్ 29న జరిగే ఏపూరి దండోరా మహాసభను జయప్రదం చేయాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పది మందిని సభకు తీసుకురావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గట్టిగుండ్ల రవి ఏపూరి ఫౌండేషన్ సీనియర్ నాయకులు, పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బకరం శ్రీను , ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు మేడి నరసింహ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కందుల మోహన్,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుల్లెంల సందీప్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్ గౌడ్ , బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు ,డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు కట్టిల శివకుమార్ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

కుడుతాల నాగరాజు – తెలంగాణ మాదిగ స్టూడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల సురేష్ , స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొజ్జ దేవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా సనియర్ నాయకులు ఎరోళ్ళ శ్రీను , కొండ కేలేష్, పెరిక అంజి, కొండ మహేష్, నిఖిల్, అశోక్, రవి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల్లో కొండంత ఆనందం నింపిన వర్షాలు

**ఎండలతో ఎండిపోతున్న పంటలకు జీవకళ..**

సూర్యాపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 24:( వార్త వేదిక సూర్య)

జిల్లాలో కురుస్తున్న వర్షాలు రైతుల్లో కొండంత ఆనందాన్ని నింపుతున్నాయి నిన్న మొన్నటి వరకు ఎండలు, నీటి కొరతతో రైతులు ఆందోళన చెందిన అన్నదాతలు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు జల్లు పంట పొలాలకు కొత్త ఊపిరి పోస్తుండటంతో రైతుల్లో ఆశలు

**పంటలకు జీవం... రైతుల లో చిగురించిన ఆశలు**

ఎండల ప్రభావంతో వాడిపోతున్న పంటలకు ఈ సమయంలో కురుస్తున్న వర్షాలు అమృతంలా మారుతున్నాయి. పొలాల్లో తేమ పెరగడంతో పంటలకు అవసరమైన నీరు అందుతోంది. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల్లో నీటి కోసం ఎదురుచూస్తున్న పంటలకు ఈ వర్షాలు ఎంతో మేలు చేస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ మేరకు రైతుల్లో ఉత్సాహం నెలకొంది.

**పెరగనున్న భూగర్భ జలాలు...**

వర్షపు నీరు భూమిలోకి ఇంకడంతో బావులు, బోరుబావుల్లో నీటిమట్టాలు పెరిగే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాబోయే రోజుల్లో పంటలకు సాగునీటి ఇబ్బందులు కొంతమేర తగ్గుతాయని చెబుతున్నారు.

**చెరువులు, కుంటలకు జలకళ....**

వర్షాలతో సూర్యాపేట జిల్లా మండలంలోని చెరువులు, కుంటల్లోకి నీరు చేరడంతో గ్రామీణ ప్రాంతాల్లో జలకళ సంతరించుకుంటోంది. పశువులకు తాగునీటి సమస్య కూడా తగ్గే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మొత్తంగా మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు రైతులకు ఉపశమనం కలిగించడంతో పాటు పంటలకు జీవం పోస్తున్నాయని, మరికొన్ని రోజులు ఇదే విధంగా వర్షాలు కొనసాగితే వ్యవసాయ వరి పంటలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో వరసిద్ధి గణనాథునికి ఘనంగా వీడ్కోలు



సూర్యాపేట జిల్లా బ్యూరో చిలుకూరు సెప్టెంబర్ 24:( వార్త వేదిక సూర్య )

మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో, ఉన్న విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడైన వరసిద్ధి గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో కొలువుదీరిన గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, కాలనీ ప్రజలు కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభాలు కలగాలని ప్రార్థనలు చేశారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం నిమజ్జనానికి వైభవంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. తల్లి గంగమ్మ ఒడికి చేరేందుకు బయలుదేరిన వరసిద్ధి గణనాథుని ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపారు. గణనాథుని ఊరేగింపు సందర్భంగా,భక్తుల సందడితో కళకళలాడాయి. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు అనే తేడా లేకుండా కాలనీ సభ్యులంతా ఒకచోట చేరి నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు భక్తులు భక్తిగీతాలకు నృత్యాలు చేస్తూ, డ్యాన్సులతో సందడి చేస్తూ గణనాథుడికి వీడ్కోలు పలికారు. గణపతి బప్పా మోరియా అంటూ నామస్మరణలు చేస్తూ భక్తులు ఉత్సాహంగా ముందుకు సాగారు. గణపతి ఆరాధనకు హిందూ సంప్రదాయంలో ప్రత్యేకమైన విశిష్టత ఉందని భక్తులు పేర్కొన్నారు. ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా ముందుగా విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని, గణనాథుని అనుగ్రహంతో చేపట్టిన ప్రతి కార్యం విజయవంతంగా సాగాలని నిర్వహించిన ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం, ఆయురారోగ్యాలు, సకల శుభాలు నిండాలని భక్తులు ఆకాంక్షించారు. నవరాత్రుల ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గణనాథుని కృపాకటాక్షాలు లభించాలని కోరుకున్నారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు ఇచ్చి, ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం భక్తుల నామస్మరణల మధ్య గణనాథుని విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా భక్తులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవాల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కమిటీ సభ్యులు, జగ్జీవన్ రామ్ నగర్ కాలనీ చెందిన ప్రజలు కుటుంబ సభ్యులు, చిన్నారులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ




## విజయకృష్ణ మల్టీస్పెషాల్టి ఆసుపత్రిలో అన్ని రకాల ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు

**అన్ని రకాల ఇన్సూరెన్స్ కంపెనీల క్యాష్ లెస్ వైద్య సదుపాయాలు**

సూర్యాపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 24:( వార్త వేదిక సూర్య)

సూర్యాపేట లో గత 30 సంవత్సరాలుగా వైద్య రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన సేవలను ప్రజలకు అందిస్తున్న శ్రీ విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మరింతగా తమ వైద్య సేవలను విస్తరించింది. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం, ఆరోగ్యశ్రీ, జర్నలిస్టుల ఆరోగ్య పథకం తదితర సేవలు ప్రజలకు అందించడంలో భాగంగా తాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఉద్యోగుల ఆరోగ్య పథకం విభాగం కింద ప్రభుత్వ ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చిన విధంగానే సూర్యాపేట విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి కూడా అనుమతి ఇచ్చిందని నిర్వాహకులు, సీనియర్ డాక్టర్లు డాక్టర్ రామకృష్ణ విజయలక్ష్మి లు గురువారం వివరించారు. వివిధ రకాల వైద్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంతో పాటు, విలేకరులకు జే హెచ్ ఎస్ (జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్) ప్రభుత్వ ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) విభాగాల కింద ఆధునిక సాంకేతికతతో వైద్య రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని హైదరాబాదు స్థాయిలో లభించే శస్త్ర చికిత్సలను సూర్యాపేటలోనే అనుభవం గల సీనియర్ వైద్యుల ద్వారా అందిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా మాత్రమే కాకుండా స్టార్ హెల్త్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజి, రిలయన్స్ జనరల్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, ఆదిత్య బిర్లా ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ లాంబార్డ్, రాయల్ సుందరం ఇన్సూరెన్స్, చోళ మండలం ఇన్సూరెన్స్, ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ లతో పాటు మొత్తం 38 రకాల ఇన్సూరెన్స్ కంపెనీల ఇన్సూరెన్స్ కలిగి ఉన్న వారికి క్యాష్ లెస్ వైద్య సౌకర్యం అందిస్తున్నట్లు, విజయకృష్ణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో ఆధునిక టెక్నాలజీ అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ రామకృష్ణ, విజయలక్ష్మి లు కోరారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని వంగూరు, పోల్కంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ సభ్య లు , సబ్ కలెక్టర్ సలోని చాబ్రా లతో కలిసి, పాఠశాలలో నిర్మానులకు సంబంధించిన ప్రభుత్వం ఆమోదించిన మ్యాపులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. ప్రస్తుత నిర్మాణాలు మ్యాపులకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అన్నయ అంశాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యతతో పాటు, పనుల్లో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మ్యాప్, డిజైన్, నిర్మాణ ప్రణాళిక ప్రకారమే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ప్రతి నిర్మాణ దశలో నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తదుపరి పనులను చేపట్టాలని ఆదేశించారు.

నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల పురోగతిపై పాఠశాలల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడమే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పాఠశాల భవనాలు ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూరేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాలల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేగంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఆమోదించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# నాగర్‌కర్నూల్



## ఫార్మసిస్టుల సాధికారతే.. ప్రజారోగ్యానికి శ్రీరామరక్ష

**-మందుల భద్రత నుంచి ప్రజారోగ్యం వరకు ఫార్మసిస్టులది కీలక పాత్ర**

**కాంట్రాక్ట్ సిబ్బంది క్రమబద్ధీకరణ, కాలపరిమితి ఆధారిత పదోన్నతులు కల్పించాలి**

**-తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామగట్ల కుమార్**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా 24

ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించడంలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రాష్ట్ర ఫార్మ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామగట్ల కుమార్ అన్నారు. మందుల భద్రత, నాణ్యత, సరైన వినియోగం, నిల్వ, పంపిణీతో పాటు టీకాల నిర్వహణ, ఔషధ రంగంలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు.

ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2026 సంవత్సరానికి "ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఫార్మసిస్టుల సాధికారత" అనే ఇతివృత్తంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యుడు వ్యాధిని గుర్తిస్తే.. చికిత్సకు అవసరమైన ఔషధం సురక్షితంగా, నాణ్యంగా రోగికి చేరేలా చేయడంలో ఫార్మసిస్టు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఫార్మసిస్టుల సాధికారత ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ఫార్మసిస్టుల న్యాయమైన డిమాండ్లు

హోదాకు తగిన గుర్తింపు: ఫార్మసిస్టులను 'ఫార్మసీ ఆఫీసర్'గా గుర్తించిన నేపథ్యంలో వారి వృత్తిపరమైన అభివృద్ధికి, సేవల విస్తరణకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యం కల్పించాలి.

కాలపరిమితి ఆధారిత పదోన్నతులు: ఆరు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఫార్మసీ ఆఫీసర్లకు సీనియర్ ఫార్మసీ ఆఫీసర్, 12 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారికి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా పదోన్నతులు కల్పించాలి.

పీహెచ్‌సీల్లో అదనపు పోస్టులు: రోగుల సంఖ్య, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక సీనియర్, ఒక జూనియర్ ఫార్మసీ ఆఫీసర్ పోస్టులను మంజూరు చేయాలి.

క్రమబద్ధీకరణ, నియామకాలు: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన ఫార్మసిస్టులను క్రమబద్ధీకరించాలి. 2024 నోటిఫికేషన్ ద్వారా చేపట్టిన నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి.

ౢాష్ట్రుతీఎ.ణ అభ్యర్థులకు అవకాశాలు: ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో మిడ్-లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్లు (మీహ్నూ)గా ఉన్నత విద్యనభ్యసించిన ౢాష్ట్రుతీఎ.ణ అభ్యర్థుల సేవలను వినియోగించుకోవాలి.

స్వయం ఉపాధికి ప్రోత్సాహం: నిరుద్యోగ ఫార్మసిస్టులకు జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు రూ.5 లక్షల వరకు సబ్సిడీ అందించాలి. ప్రైవేట్ ఫార్మసీలు, ఆస్పత్రుల్లో పనిచేసే ఫార్మసిస్టులకు అర్హత, బాధ్యతలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజారోగ్య వ్యవస్థలో ఫార్మసిస్టుల సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవడంతోపాటు, వారి వృత్తిపరమైన హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని దామగట్ల కుమార్ కోరారు.

## ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా




నాగర్ కర్నూల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ డే సందర్భంగా విద్యార్థులు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు స్వచ్ఛభారత్, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రిన్సిపల్ మదన్ మోహన్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, వనిత, కోదండరాములు, రామకృష్ణ, రాఘవేందర్, ముజఫర్, శోభారాణి, నరేష్, పూజ తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి పీహెచ్‌సీ నిర్మాణ పనులు అక్టోబర్ 5లోగా పూర్తి చేయాలి



**పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి**

**మౌలిక వసతులు ముందుగానే సిద్ధం చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ గురువారం పరిశీలించారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్ దేవ సహాయం సంబంధిత అధికారులతో కలిసి ఆయన నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల పురోగతిని, భవన నిర్మాణ నాణ్యతను పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. భవన నిర్మాణంలో వినియోగిస్తున్న సామగ్రి, పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి అక్టోబర్ 5వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని, వనరులను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాణ్యత విషయంలో మాత్రం ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణంలో నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పీహెచ్‌సీ భవనం ప్రజల ఆరోగ్య సేవలకు ఉపయోగపడే కీలకమైన ప్రభుత్వ భవనం కావడంతో నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. భవనం దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని, నాణ్యతలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,

నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యతను పరిశీలించడంతో పాటు, పనులు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులకు సూచించారు. పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణంతో పాటు వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు, ఇతర మౌలిక వసతులను కూడా సిద్ధం చేయాలని సూచించారు.

పీహెచ్‌సీ ప్రారంభించే సమయానికి భవనం పూర్తిస్థాయిలో వినియోగానికి సిద్ధంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు సమర్థవంతంగా అందేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని,

భవనం నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, గడువు పొడిగింపులకు అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో పనులు కొనసాగించాలని సూచించారు.

# రాయిచేడ్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

ఉప్పునుంతల మండలం రాయిచేడ్ గ్రామంలో అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, పాఠశాల నిర్మాణానికి చేపట్టాల్సిన పనులు, ప్రస్తుత పనుల పురోగతి, నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదులు, విద్యార్థుల వసతి, భోజన సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, క్రీడా సౌకర్యాలు తదితర అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు చిన్నారుల ఆపన్నహస్తం..

**టెంట్ హౌస్ సామగ్రి కోసం రూ.1,100 విరాళం..**



మహబూబ్ నగర్ బ్యూరో,సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం యన్మన్ గండ్ల గ్రామంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. గణనాథుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామంలో ఏర్పాట్లు కొనసాగుతున్న వేళ చిన్నారులు తమ వంతు సహాయాన్ని అందించి భక్తి, సేవాభావాన్ని చాటుకున్నారు.

గణేష్ మండపానికి అవసరమైన టెంట్ హౌస్ సామగ్రి కోసం గ్రామానికి చెందిన చిన్నారులు తమ వద్ద ఉన్న డబ్బును సమకూర్చుకుని మొత్తం రూ.1,100 విరాళంగా అందించారు. చిన్న వయసులోనే భక్తితో ముందుకొచ్చి ఉత్సవాల నిర్వహణకు తమ వంతు సహకారం అందించడం పట్ల గ్రామస్థులు,చాకలి ఐలమ్మ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. చిన్నారుల ఈ సేవాభావం ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని, భక్తి కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. గణనాథుడిపై ఉన్న భక్తితో చిన్నారులు అందించిన ఈ విరాళం విలువ డబ్బుతో కొలవలేనిదని, వారి భక్తి, మంచి మనసే ముఖ్యమని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఈ చిన్నారులపై ఎల్లవేళలా ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విద్యలో ఉన్నతంగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నారు.




# గ్రామాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలి,

**జీ-రామ్‌జీ పథకంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి,**

**పథకం విధివిధానాలను క్షుణ్ణంగా తెలుసుకొని పారదర్శకంగా పనులు చేపట్టాలి,**

**గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో నూతనంగా అమలు చేస్తున్న విక్షిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్--జీ రామ్‌జీ పథకం ద్వారా చేపట్టనున్న నూతన పనులు, వాటి విధివిధానాలు,వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళికలపై గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో శిక్షణా అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్‌లకు పథకం అమలు తీరుపై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులు, మౌలిక వసతులు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పథకం ద్వారా పనులను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అత్యంత అవసరమైన పనులను గుర్తించి, వాటికి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

జీ-రామ్‌జీ పథకం కింద చేపట్టే పనుల విషయంలో సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు పథకం మార్గదర్శకాలు, నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, ఈ పథకం ద్వారా గ్రామంలో 375 రకాల పనులు చేపట్టేందుకు వీలుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులను చేపట్టరాదని, ప్రతి పని నిర్దేశించిన విధివిధానాల ప్రకారమే కొనసాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి పనులను ఎంపిక చేయాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, సహజ వనరుల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించిన అవసరాలను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

చేపట్టే ప్రతి పని నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని,. పనుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత కూడా వాటి ప్రయోజనం గ్రామ ప్రజలకు దీర్ఘకాలం అందేలా శాశ్వత ప్రాతిపదికన పనులను చేపట్టాలని కలెక్టర్ అన్నారు

ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, పనుల వివరాలు, ఖర్చులు, పురోగతి తదితర అంశాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పథకం కింద మంజూరయ్యే నిధులను నిర్దేశిత నిబంధనల ప్రకారం మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.

పథకం అమలుకు సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, పథకం అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, జిల్లా కలెక్టర్ సూచించారు.

గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని, జీ-రామ్‌జీ పథకం లక్ష్యాలను సాధించేలా ప్రతి గ్రామపంచాయతీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు.

అనంతరం పథకం అమలు విధానం, పనుల ఎంపిక, ఆమోద ప్రక్రియ, పనుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచ్‌లకు వివరంగా అవగాహన కల్పించారు.

ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిపిఓ శ్రీరాములు, అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి యశ్వంత్ రావు ,జిల్లాలోని 460 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేటకు ఎంపీ డీకే అరుణ రాక...

**అంగన్ మిలాన్ సేవా కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు సన్మానం..**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య ):



మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మహిళా మోర్చా నిర్వహిస్తున్న 'అంగన్ మిలాన్ సేవా కార్యక్రమం'లో భాగంగా ఈ నెల 25 నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లను సన్మానించే కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు నవాబ్‌పేట మండల కేంద్రానికి రానున్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ ప్రైమరీ స్కూల్ సమీపంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలను సన్మానించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమాన్ని బీజేపీ నవాబ్‌పేట మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి, జిల్లా యువ నాయకులు అర్జున్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదయ్య, మధుసూదన్ రెడ్డితో పాటు మండల పదాధికారులు, బీజేపీ సీనియర్ నాయకులు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొననున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సంక్షేమం కోసం అందిస్తున్న సేవలను గుర్తించి వారిని ప్రజల సమక్షంలో సత్కరించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



## దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

### ప్రతి బూత్‌లో నివాళులు.. మొక్కలు నాటాలి: ఆర్. బాల త్రిపుర సుందరి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని రేపు (సెప్టెంబర్ 25) బీజేపీ ఆధ్వర్యంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్. బాల త్రిపుర సుందరి పిలుపునిచ్చారు.

ప్రతి బూత్‌లో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులు అర్పించడంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శక్తి కేంద్రాల వారీగా అన్ని బూత్‌లలో కార్యక్రమాలు జరిగేలా జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల రాష్ట్ర, జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకుని సామాజిక కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని ఆమె సూచించారు. జయంతి సందర్భంగా నివాళులర్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## పాలమూరు ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం

### వారి ఆశయాల సాధనకు కృషి చేస్తాం: ఏపి జితేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):






పాలమూరు ప్రాంత హక్కులు, అభివృద్ధి కోసం సాగిన ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయమని ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపి జితేందర్ రెడ్డి అన్నారు. బండమీదిపల్లిలోని పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు ప్రాంతానికి చెందిన అనేక మంది కీలక పాత్ర పోషించారని, వారి పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పాలమూరు సమగ్ర అభివృద్ధితోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

సాగునీరు, ఉపాధి, విద్య, వైద్యం, క్రీడలు తదితర రంగాల్లో ప్రాంతానికి మరింత ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం పలువురు ఉద్యమకారులను ఏపి జితేందర్ రెడ్డి ఆత్మీయంగా కలుసుకుని వారి ఉద్యమ అనుభవాలను, జ్ఞాపకాలను తెలుసుకున్నారు. పాలమూరు భవిష్యత్ అభివృద్ధిపై వారితో చర్చించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేష్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి, పిడమర్తి రవి, సతీష్, చంద్ర నాయక్, అన్వర్ పాషా, రహీమ్‌తో పాటు పలువురు ఉద్యమకారులు, ఉద్యమ నేతలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూర్గుల రామకృష్ణారావు కళాశాలలో పురాతన నాణేల ప్రదర్శన



### 500కు పైగా నాణేలు.. ఆకట్టుకున్న సముద్ర సంపద వస్తువులు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ)లో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో పురాతన నాణేలు, కరెన్సీ నోట్లు, సముద్ర సంపదకు సంబంధించిన వివిధ వస్తువులతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు చరిత్ర, సంస్కృతి, ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ.. పురాతన నాణేలు, చారిత్రక వస్తువులను పరిశీలించడం ద్వారా ఆయా కాలాల చరిత్ర, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజుల పాలన తదితర అంశాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవచ్చన్నారు. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో చారిత్రక అవగాహనతో పాటు జ్ఞానాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

చరిత్ర శాఖ అధ్యాపకులు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ప్రదర్శనలో మౌర్యులు, గుప్తులు, మొఘలులు, విజయనగర రాజులు, ఢిల్లీ సుల్తానులు, నిజాం పాలకులతో పాటు బరోడా, మైసూరు, మరాఠా రాజ్యాలకు సంబంధించిన నాణేలను ప్రదర్శించినట్లు తెలిపారు. రోమన్, గ్రీకు తదితర ప్రాంతాలకు చెందిన పురాతన నాణేలు కూడా ఉన్నాయని, మొత్తం 500కు పైగా నాణేలు ప్రదర్శనలో ఉంచినట్లు వివరించారు. ఈ నాణేలు ఆయా కాలాల రాజకీయ, ఆర్థిక, సామాజిక చరిత్రను అర్థం చేసుకోవడానికి ముఖ్యమైన ఆధారాలని పేర్కొన్నారు.

సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ.. తాను సేకరించిన పురాతన నాణేలు, కరెన్సీ నోట్లు, సముద్ర జీవ వైవిధ్యానికి సంబంధించిన వస్తువులను విద్యార్థుల అవగాహన కోసం ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు.

ఇందులో సుమారు 60 విదేశీ నాణేలు, 30 కరెన్సీ నోట్లు, భారతదేశానికి చెందిన ఒక పైస నుంచి రూ.20 వరకు వివిధ కాలాలకు చెందిన నాణేలు, ఈస్ట్ ఇండియా కంపెనీ కాలం నాటి నాణేలు ఉన్నాయని వివరించారు.

అదేవిధంగా వివిధ రకాల శంఖాలు, ఆల్చిప్పలు, సముద్రపు గవ్వలు, ముత్యపు చిప్పలు, నత్త గుల్లలు, కోరల్స్, స్టార్‌ఫిష్, పగడాలు, గోమతి చక్రాలు, విష్ణు చక్రపు రాళ్లు తదితర సముద్ర సంపదకు సంబంధించిన వస్తువులను కూడా ప్రదర్శించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు పరీక్షల నియంత్రణ అధికారి ప్రవీణ, కంట్రోలర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సులేమాన్, సదాశివయ్య, నాగలక్ష్మి, ఆంజనేయులు, పుష్పలత, వెంకటయ్య, నాగరాజు, నందకిషోర్, నరసింహ, రవీందర్ రెడ్డి, రాజేందర్, అదిల్, వీర ప్రతాప్ తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్రను పుస్తకాలకే పరిమితం కాకుండా పురాతన నాణేలు, చారిత్రక వస్తువులను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం కల్పించడంతో ఈ ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




### ఇంచార్జి ప్రిన్సిపాల్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):

ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళలు (స్వయం ప్రతిపత్తి) కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ మొక్క నాటి ప్రారంభించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు కలిసి కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.




అనంతరం ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం, సేవాభావం, సామాజిక బాధ్యతతో పాటు సమాజంలో విద్యార్థుల పాత్రపై అవగాహన కల్పించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరసత్వం, సేవాభావం పెంపొందుతాయని అధ్యాపకులు వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. "నాట్ మీ బట్ యూ -- నేను కాదు, నీవు" అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు కలమ్మ, వాసంతి, డా. ఎన్. మార్కండేయ, ఎం. మద్దిలేటి, అధ్యాపకులు మధుసూదన శర్మ, డా. ఉషాలక్ష్మి, డా. ఎం. ప్రవీణ్ కుమార్‌తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలతో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత..

### మొక్కలు నాటిన వాలంటీర్లు.. ఎయిడ్స్ అవగాహన..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):



జడ్చర్ల డా. బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ప్రవీణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఎన్ఎస్-ఎస్ లో సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. "ఒక్కసారి వాలంటీర్ అయితే జీవితాంతం వాలంటీరే" అనే భావనతో సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ప్లాస్టిక్



వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాజాత బృందం పాటలు, పద్యాలు, కళారూపాల ద్వారా హెచ్ఐవి /ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. వి. శ్రీనివాసులు, డా. ఎ. మాధురి, డా. బి. సదాశివయ్య, వి. వేణుతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, సుమారు 500 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్





## తెలంగాణకు 2 లక్షల పి ఎం ఏ వై - జి ఇళ్లు..

### నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కేంద్రం: పాలమూరు బీజేపీ ఎంపీడీకే అరుణ..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణలో గ్రామీణ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-- గ్రామీణ్ ( పి ఎం ఏ వై - జి ) కింద తెలంగాణకు 2 లక్షల ఇళ్లను, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంజూరు చేసి తొలి విడత నిధులను రాష్ట్రానికి అందించినట్లు పాలమూరు ఎంపీ డీకే అరుణ తెలిపారు.

ఈ నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంపీ డీకే అరుణ,బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.

'అందరికీ ఇళ్లు' లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందని, అర్హులైన పేద కుటుంబాలకు దశలవారీగా గృహ నిర్మాణ సహాయం అందుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో గతంలో పి ఎం ఏ వై - జి అమలు కాలేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు పేర్కొంటుండగా, ప్రస్తుత దశలో రాష్ట్రానికి 2 లక్షల ఇళ్ల ప్రక్రియ ప్రారంభమైంది.

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంపై పాలమూరు ఎంపీ డీకే అరుణ,బీజేపీ నాయకులు విమర్శలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణంలో పారదర్శకతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను అర్హులైన నిరుపేదలకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్ అప్పగింత...

### బాధితుడికి ఫోన్‌ను తిరిగి అందించిన నవాబ్‌పేట ఎస్సై..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):




సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను నవాబ్‌పేట పోలీసులు గుర్తించి బాధితుడికి తిరిగి అప్పగించారు.

నవాబ్‌పేట మండలం హన్మాసానిపల్లెకు చెందిన జి. రాజేష్ ఫిబ్రవరి 25న మోటార్‌సైకిల్‌పై మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా తన రూ.25 వేల విలువైన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీనిపై నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను ట్రేస్ చేశారు.

జడ్చర్లలో ఫోన్‌ను గుర్తించిన పోలీసులు సెప్టెంబర్ 24న బాధితుడు రాజేష్‌కు మొబైల్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాకిటి నరేందర్ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేయాలని ప్రజలకు సూచించారు.

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

**- 13 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి**

**: ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 24 వార్త వేదిక సూర్య**

జిల్లాలో పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్‌లో పత్తి కొనుగోళ్లపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి, కనీస మద్దతు ధర (మీస్రా), కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి క్వింటాలుకు రూ. 8,667 కనీస మద్దతు ధర నిర్ణయించిందని భాస్కర్ రావు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్దతు ధర సుమారు రూ. 557 పెరిగిందని పేర్కొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ ఏడాది సుమారు 1.12 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, దాదాపు 6.75 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో సుమారు 35 వేల మంది పత్తి రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉందన్నారు. రైతులు తమ పత్తిని మద్దతు ధరకు విక్రయించుకునేలా జిల్లాలోని 13 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

అలాగే కొనుగోలు కేంద్రాల్లో తూకం, నాణ్యత పరిశీలన, మౌలిక వసతులు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా, సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్డీవో



కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, సీసీఐ మహబూబ్‌నగర్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్, పత్తి జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ సభ్యులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ పరిశ్రమల తొలగింపునకు ఉద్యమం ఉధృతం

**- అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లో కాలుష్యంపై సీపీఎం ఆగ్రహం**

**భువనగిరి/ పోచంపల్లి, సెప్టెంబర్ 24 వార్త వేదిక సూర్య :** పరిశ్రమల యజమానుల లాభాలకే పాలకులు, అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని, కెమికల్ పరిశ్రమల కాలుష్యంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడం లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించారు. అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల పరిధిలోని కెమికల్ పరిశ్రమలను తొలగించే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. గురువారం దోతిగూడెం గ్రామంలో సీపీఎం శాఖ సమావేశం అనంతరం నిర్వహించిన కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడారు. ఈ రెండు గ్రామాల పరిధిలోని 11 కెమికల్ పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయన పదార్థాలు, విషవాయువుల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, పంటలు, వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని ఆయన ఆరోపించారు. పండించిన పంటలు, కూరగాయ లపై కూడా కాలుష్య ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రసాయనా లను నిల్వ చేయడం, రక్షణ చర్యలు పాటించక పోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని నర్సింహ ఆరోపించారు. విషవాయు కాలుష్యం కారణంగా స్థానికులు శ్వాస సంబంధిత సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని నిరంతరం పర్యవేక్షించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి చేయడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని అన్నారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందించాలని, వ్యవసాయ భూములను కాపాడేందుకు కెమికల్ పరిశ్రమలను ఈ ప్రాంతం నుంచి తరలించాలని నర్సింహ డిమాండ్ చేశారు. పరిశ్రమల తొలగింపు వరకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని, ఈ ఉద్యమంలో సీపీఎం ముందుండి పోరాడుతుందని తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ జల, వాయు కాలుష్యానికి కారణమవుతున్న కెమికల్ పరిశ్రమలను తొలగించాలని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులను గుర్తించేందుకు రీసర్వే నిర్వహించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన




కమిటీలో కాలుష్య ప్రభావిత ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 1న దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామా ల నుంచి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు వందలాది మందితో పాదయాత్ర నిర్వహించి, అనంతరం మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు కలుకూరి బిక్షపతి, రైతులు గుర్రం రామచంద్రారెడ్డి, ముద్దం సత్తయ్య, యాస మల్లారెడ్డి, గూని మల్లయ్య, గుమ్మి దామోదర్‌రెడ్డి, రావుల రాంరెడ్డి, కడెం మహేష్, రావుల బాల్‌రెడ్డి, వస్పరి శ్రీశైలం, అర్ల నరసింహ, వస్పరి అంజమ్మ, కలమ్మ, భారతమ్మ, పూజిత, జయమ్మ, రావుల ధనలక్ష్మి, కమలమ్మ, సత్తిరెడ్డి, వనమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి

# ఆలేరు ఎక్సైజ్ సీఐకి ఘన సత్కారం

**- మర్యాదపూర్వకంగా కలిసిన మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్**

**- శాలువాతో సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేత**




**యాదాద్రి భువనగిరి / వార్త వేధిక సూర్య :-** ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) జి. నాగలక్ష్మినిగౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలేరులోని కార్యాలయానికి వెళ్ళి సీఐ నాగలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించి, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్సైజ్ పరిధిలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఐ దృష్టికి తీసుకువెళ్లారు. వృత్తి పరంగా గీత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్సైజ్ అధికారుల తరపున పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో (మోకుదెబ్బ) ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి గౌడ్ ఉపాధ్యక్షుడు బండి సత్యనారాయణ గౌడ్ బూడిది యాదగిరి గౌడ్ పాండవుల రాములు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా సురిగి రమేష్ గౌడ్



**నల్లగొండ టౌన్ సెప్టెంబర్ 24 వార్త వేదిక సూర్య:** గౌడ సంఘ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురికి రమేష్ గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాదులోని ఫిలింనగర్ ఆఫీసులో నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సురిగి రమేష్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడి గా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు రామచంద్రయ్య గౌడ్ కి, రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌడ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్ తంతనపల్లిశంకర్, పెద్ది వెంకటయ్య సురిగి సైదులు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# విగ్రహ దాతలకు ఘన సన్మానం



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** మోటకొండూరు మండలం నాంచారిపేట: గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహ దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలైన పైళ్ల వినోద - సుధాకర్ రెడ్డి, పీసరి ఉమా - శ్రీకాంత్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఆకుల కోటేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాతల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ పైళ్ల సుదర్శన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు పోతగాని వెంకటేష్ గౌడ్, పైళ్ల మహేష్ రెడ్డిలతో పాటు కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, అమరేందర్ గౌడ్, శివ గౌడ్, మధు, చింటూ, మస్తాన్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# 27న యాదగిరిగుట్టలో జరిగే ఆవిర్భవ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**వలిగొండ: సెప్టెంబర్ 24 ( వార్తావేదిక సూర్య )**

ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలకై గత తొమ్మిది సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమకారుల హక్కులను మేనిఫెస్టోలో పెట్టించిన ఘనత ఉద్యమకారుల పోరందేనని, ఈనెల 27న యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో జరిగే తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గౌరవ సలహాదారుడు బొడిగె సుదర్శన్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, కదిరేణి స్వామి, ఐటి పాముల పుష్పమ్మ, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్, ఉక్కుర్తి స్వామి, పారుపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ భక్త భజన మండలి గణేష్ లడ్డూను రూ.85 వేలకు దక్కించుకున్న వెల్దుర్తి కుటుంబం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ):** ఆజాద్ రోడ్డులోని శ్రీరామ భక్త భజన మండలి లో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు వేలం ఉత్కంఠ భరితంగా సాగింది స్వామివారి లడ్డును దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. చివరకు మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్, శ్రీమతి వెల్దుర్తి చంద్రకళ దంపతులు రూ. 85 వేలకు దక్కించుకున్నారు. ఎంతో పవిత్రమైన వినాయకుని లడ్డూను తగ్గించుకున్న వెల్దుర్తి



దంపతులను భక్త భజన మండలి కమిటీ సభ్యులు భక్తులు అభినందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ భక్తులచే పూజలు అందుకున్న మహాగణపతి లడ్డు ప్రసాదం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. వేలం పాటలో వెల్దుర్తి సాయినాథ్, వెల్దుర్తి వంశీనాథ్, భజన మండలి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.21,516లకు గణపతి లడ్డూ.. కైవసం చేసుకున్న పోతు రంజిత్ కుమార్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 ( వార్త వేదిక సూర్య ) :** టీఎన్జీవోస్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది. వేలంపాటలో పోతు రంజిత్ కుమార్ రూ. 21 516లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు రంజిత్ కుమార్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అనంతరం లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా పోతు రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. గణపతి లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 127 || శుక్రవారం || సెప్టెంబర్, 25, 2026




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలి**

**ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్‌రావు**

**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 24,వార్త వేదిక సూర్య :** యాదాద్రి జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఇందిరమ్మ ఇళ్లు, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల మంజూరు, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అర్హులైన గుడిసెవాసులందరినీ గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరుకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అలివేలు, ఉప కార్యనిర్వహణ ఇంజినీర్లు, సహాయ



ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ లకు జలకళ..



**తుంగతుర్తి, సెప్టెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తుంగతుర్తి నియోజకవర్గంలోని బిక్కేరు వాగులో నిర్మించిన తాటిపాముల, ధర్మారం చెక్ డ్యామ్ లు మత్తడి దూకుతున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చెక్ డ్యాములకు నీరు భారీగా చేరి జలకళను సంతరించుకున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెక్ డ్యామ్ లోకి నీరు భారీగా చేరడంతో భూగర్భ జలాలు పెరిగి పంట పొలాలకు సాగు నీరు పుష్కలంగా అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ గణనాథుని నిమజ్జన శోభాయాత్ర ఘనంగా ప్రారంభం

**- ప్రగతి నగర్ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 24, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో ప్రగతి నగర్‌లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణనాథుని నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. శివాజీ యూత్ శాశ్వత అధ్యక్షులు గ్యాస్ చిన్న అధ్యక్షతన జరిగిన ఈ ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోతన ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, ఇలియాస్, బెండ శ్రీకాంత్, గుర్రాల శ్రీనివాస్, డాకోరి ప్రకాష్, శోభన్ బాబు, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

## మండల ఉత్తమ ఆర్ట్ టీచర్ అవార్డు అందుకున్న సంగిశెట్టి రాములు



**వలిగొండ: సెప్టెంబర్ 24 ( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సంగిశెట్టి రాములు మండల్ బెస్ట్ టీచర్ - 2026 అవార్డును అందుకున్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి, ఎంఈఓ ఎస్ భాస్కర్, స్థానిక సర్పంచి కే వెంకట పాపిరెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**- ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 24**

**(వార్త వేదిక సూర్య):**

ఆలేరుపట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన హ్యూమానిటీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి అనిత మరియు ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని





అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను హ్యూమానిటీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు ఎం.ఏ. ఏజాస్, కాసుల భాస్కర్ శాలువాతో సన్మానించారు. నూతనంగా సెంటర్‌ను ఏర్పాటు చేసిన ఎం.ఏ. ఏజాస్, కాసుల భాస్కర్‌లను ఎమ్మెల్యే అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు కౌన్సిలర్ జూకంటి సంపత్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టేకొమ్ముల సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంధ మల్ల అశోక్ పార్టీ కార్యకర్తలు స్థానికులు, ప్రజలు నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 24 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి గ్రామంలో సాంక్షన్ అయిన ఆర్ అండ్ బి రోడ్ ను పరిశీలి ంచారు. గ్రామంలో పనులు జరుగుతున్న పంట కుంట పంపాడు పనులను పరిశీలించడం జరిగినది గ్రామపంచాయతీని సందర్శించి ఎలెన్నో ప్రభావం వల్ల వచ్చే అనర్థాలను వివరిస్తూ పంట కుంటలు మరియు నీటి కుంటలు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో ఉన్న చెరువును పూడిక తీసి నీరు నిలిచే విధంగా చూ డాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత సుందర్ వార్డు సభ్యులు సప్పిడి ప్రభా కర్ రెడ్డి మాధవుని పరమేశ్వరి శంకర్ పంచాయతీ






సెక్రెటరీ పద్మజ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ సర్పంచ్ అంతటి రమేష్ గౌడ్, కడగంచి చలమందరాజు కడగంచి జనార్ధన్ పబ్బు లింగస్వామి కడగంచి వెంకటేశం బోయ దశరథ ఏపీవో ఈశ్వరయ్య ఈసి రమాదేవి టి ఏ నీల ఫీల్డ్ అసిస్టెంట్ లలిత పాల్గొన్నారు.

## ప్రజాసేవతోపాటు మానవత్వంలో ముందుంటాము చాటుకున్న 108 సిబ్బంది



**ఆలేరు మున్సిపల్ టౌన్:సెప్టెంబర్ 24(వార్త వేదిక సూర్య) :** 15 వేల నగదు మొబైల్ ఆస్పత్రి సిబ్బందికి అప్పగించిన 108 ప్రజా సేవకులు వివరాలలోకి వస్తే మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు మహేష్ జనగామ జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన అనే వ్యక్తి బైక్ పై హైదరాబాదు నుండి స్వంత గ్రామం వడ్లకొండకు ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా జారిపడి కింద పడిపోయాడు అతనికి గాయాలయి స్పృహలో లేకపోవడం వలన స్థానికులు 108కు సమాచారం అందించిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని 108 సిబ్బంది గాయాలైన మహేష్ కు నాణ్యమైన ప్రథమ చికిత్సను అందిస్తూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ క్రమంలో మహేష్ దగ్గర 15000 రూపాయలను మరియు అతని యొక్క మొబైల్ ను అక్కడ ఉన్న స్థానికులు అందజేయడం జరిగింది ఆ యొక్క నగదును వస్తువులను ఆలేరు108 సిబ్బంది మానవత్వంతో హాస్పటల్ సిబ్బందికి ఆలేరులో అందజేయడం జరిగింది ఈఎంటి వెంకటేష్ మరియు పైలెట్ ప్రశాంత్ లను ప్రజలు హాస్పటల్ సిబ్బంది మానవత్వంతో అతని యొక్క నగదును మొబైల్ ను అందజేసినందుకు ప్రశంసించారు







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**